RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | సంపుటి : 3, సంచిక : 106 | ఆదివారం | మార్చి 16, 2025 | పేజీలు : 4 | వెల : రూ.3-00

www.vedhanews.in

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా..ఇంత కాలం మేము ప్రచురించిన కథనాలే అందుకు ఉదాహరణ..
నిజమైన, నిఖార్సైన జర్నలిజానికి వేదికగా నిలుస్తున్న 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో నిజాలు రాసి నిఖార్సైన జర్నలిస్టుగా రాణించాలనుకునే వారికి ఇదే మా ఆహ్వానం..

**9701923260, 9701920379**

# వనం వీడి జనంలోకి..

- జన జీవనంలోకి 64 మంది మావోయిస్టులు
- భద్రాద్రి పోలీసుల ఎదుట లొంగుబాటు
- మిగతా వారూ జనజీవన స్రవంతిలో కలవాలని ఐజీపీ పిలుపు




**వేద న్యూస్, డెస్క్:**

తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దులో మావోయిస్టు పార్టీలో పని చేసే 64 మంది భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో లొంగిపోయారు. వీరిలో ఏసీఎం సభ్యులు సహా పార్టీ సభ్యులు ఉన్నారు. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులకు ఆకర్షితులై పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోయారని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. దీనికి జిల్లా ఎస్పీ, సీఆర్పీఎఫ్ వారు సంయుక్తంగా కృషి చేశారని అన్నారు.

లొంగిపోయిన 64 మందిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున మొత్తం రూ.16 లక్షలు అందజేశారు. పునరావాసంతో పాటు పని, భూమి కల్పిస్తామని ఐజీపీ హామీ ఇచ్చారు. తెలంగాణ సరిహద్దులో ఇంకా 95 మందికి పైగా మావోయిస్టులు ఉన్నాట్లు సమాచారం ఉందని, వారు కూడా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఎస్పీ, సీఆర్పీఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా ఐజీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏఐతో విద్యా బోధన సులభం

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వేద న్యూస్, వరంగల్ జిల్లా :**



ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జెల్లీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ)తో విద్య బోధనను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్‌లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావాలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుం దన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు వరంగల్ జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు జిల్లాలో ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

### 10వ తరగతిలో పది కి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తా

పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తానని తెలిపారు. మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలన్నారు. స్టోర్ రూమ్ లో సరుకులను బియ్యాన్ని పరిశీలించి సక్రమంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అంగన్వాడి కేంద్రంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని తెలుసుకొని మధ్యాహ్నం అందించిన భోజనాన్ని, అందిస్తున్న ఆరోగ్య పాల ప్యాకేట్ గడువు తేదీలను పరిశీలించి తాజావి ఎప్పుడికవుడు అందించాలన్నారు. అంగన్వాడి కేంద్ర భవనానికి పెయింటింగ్ వేయకపోవడం, నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ భవనంలోని కిటికీలకు వెంటనె మెష్ లు ఏర్పాటు చేయాలని, నిర్వహణ సక్రమంగా చేస్తూ మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అంగన్వాడి సూపర్వైజర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సృజన్ తేజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు. అంగన్వాడి సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.



# పన్ను వసూళ్లలో వేగం పెంచండి

కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

పన్ను వసూళ్లలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం డిప్యూటీ కమిషనర్లు పన్నుల అధికారితో పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించి వేగవంతంగా వస్తువులు చేయడానికి తగ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుతుందని కేవలం 15 రోజులు మాత్రమే పన్నులు వసూలు చేయడానికి అవకాశం ఉందని కావున రెవెన్యూ అధికారులు సిబ్బంది నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోవడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రవీందర్ పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ

- ఆమనగల్లు భద్రకాళి బోనాల పండుగకు పోటెత్తిన జనం

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



నల్లగొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని కాకతీయ కాలం నుండి ప్రసిద్ధిగాంచిన దేవాలయ జాతర ప్రశాంతంగా ముగిసింది. ఈ జాతరలో వివిధ జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా శనివారం తెల్లవారుజామున శ్రీ రామలింగేశ్వర దేవాలయ అగ్నిగుండాలు కాకతీయ కాలం నుండి ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. కాగా అగ్నిగుండాల నుంచి జిల్లా నలుమూలల నుంచి భక్తులు అగ్నిగుండాల నుంచి వెళుతూ కోరుకున్న కోరికలు తీరాలని మొక్కులు తీర్చుకున్నారు. అంతేకాదు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా నాలుగవ రోజు భద్రకాళి అమ్మవార్లకు గ్రామ ప్రజలు బంధుమిత్రులతో కలిసి పెద్ద ఎత్తున బోనాలను సమర్పించారు. గ్రామ ప్రజలు దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మొక్కులను తీర్చుకున్నారు. గ్రామ ప్రజలు తెల్లవారుజామున నుంచి భద్రకాళి అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. అయితే బోనాల పండుగలో ప్రత్యేకంగా డప్పు చప్పులతో బోనాలను తలపై పెట్టుకుని దేవాలయ వద్దకు చేరుకొని దేవాలయ ప్రధాన అర్చకులు రెంటల మణి శర్మ, సతీష్ శర్మ ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకలు చేశారు. దేవాలయ ప్రాంగణంలో ఎలాంటి అసౌకర్యాలకు కలగకుండా ముందస్తుగా స్థానిక ఎస్సై డి వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. భద్రకాళి అమ్మవారి సన్నిధిలో గ్రామంలో బోనం ఎత్తుకున్న ప్రతి మహిళలకు చైర్మన్ దంపతులు తాళ్ల వెంకటేశ్వర్లు అశోక కుమారి చీరలను అందించారు.ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ రామలింగేశ్వర జాతర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మునుముందు శ్రీరామలింగేశ్వర దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. మూడు రోజులపాటు శ్రీ రామలింగేశ్వర జాతర వార్తలు కవరేజ్ చేసినందుకు గాను వేద న్యూస్ సబ్ ఎడిటర్ వంగాల వెంకటేష్ శాలువాతో సన్మానించి అభినందిచారు. కష్టపడ్డ ప్రతి వాలంటీర్సును శాలువతో సన్మానించి షీల్డ్ లను అందజేశారు. అనంతరం మూడు రోజులు నిర్వహించిన ఆటల పోటీలలో భాగంగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు క్యారం బోర్డు మొదటి బహుమతి నితిన్ రావులపెంట రెండవ బహుమతి మేరగు భరత్ ప్రతాప్ మూడవ బహుమతి పానగుండ్ల హరి శ్రవణ్ చెస్ మొదటి బహుమతి శిథిలాసిని మిర్యాలగూడ రెండవ బహుమతి మున్న నాగరాజు లకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు వాకిటి బిక్షం, పెరుమాండ్ల జోజి, ముత్యాల యుగంధర్, కలమ్మ, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంటు చుక్కయ్య గౌడ్,వల్లంపట్ల ప్రవీణ్, కోల సైదులు,మిర్యాల బిక్షమయ్య,కోల పెద్ద సైదులు, మెరుగు జానీ,వల్లంపట్ల అబ్రహం,గంట కృష్ణయ్య, గౌరోజు అశోక్, పేర్ల శంకర్, గోపి, లింగరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గిర్నిబావి వద్ద కాల్పులు జరగలేదు

**వేద న్యూస్, వరంగల్ క్రైం :**



కొమ్మాల జాతర సందర్భంగా గిర్నిబావి ప్రాంతంలో ప్రభ బండ్లను వరుస క్రమంలో తరలి వెళ్లే క్రమంలో కొంతమంది వ్యక్తులు అత్యుత్సాహం ప్రదర్శించడంతో పాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసుల ఆదేశాలను పాటించకుండా, సదరు వ్యక్తులు ముందుకు వెళ్లే క్రమంలో పోలీసులకు ప్రభ బండ్లను తరలించే వారి మధ్య తోపులాట మాత్రమే జరిగిందన్నారు. అంతేకాని ఈ సంఘటనలో ఎలాంటి పోలీస్ కాల్పులు జరగలేదని తెలిపారు. కొన్ని ప్రచార మధ్యామాల్లో ఈ సంఘటనలో కాల్పులు జరిగినట్లుగా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారని, ఎవరైనా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో వార్తలు సామాజిక మధ్యమాల్లో పోస్టులు పెట్టిన, వార్తలు రాసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.

# వారం చిట్టీల దందాతో ప్రజలు విలవిల

**వేద న్యూస్, కాజీపేట :**

మైక్రో ఫైనాన్స్ వారం చిట్టీల దందాతో మడికొండ ప్రజలు విలవిలలాడుతున్నారు. అడ్డగోలుగా వడ్డీలు వసూలు చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. మడికొండ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం కాజీపేట పట్టణానికి అతి సమీపంలో ఉన్న కడిపికొండ పేద ప్రజలను మైక్రో ఫైనాన్స్‌లు టార్గెట్ చేసి వారం చిట్టీల రూపంలో పదిమందిని ఒక గ్రూపుగా తయారుచేసి లోన్లు ఇస్తూ ఒక్కరు కట్టకపోతే మిగతా 9 మంది కట్టాలని నిబంధనలు పెట్టారు. అప్పు ఇచ్చి ఇదే అలుసుగా దందాను చేస్తున్నారని ఆరోపించారు. రెక్క అడితే డొక్కాడని బ్రతుకులు ఆర్థిక ఇబ్బందులతో సుతమతమవుతున్న పేద ప్రజలను ఈ చిట్టీల దందాలో ఇరికించి మైక్రో ఫైనాన్స్ బ్యాంకులు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఫైనాన్స్ వాళ్లకు భయపడి ఇండ్లకు తాళం వేసి వేరే గ్రామంలో తలదాచుకుంటున్నామని ఈ ఫైనాన్స్ సంస్థల నుండి కాపాడాలని ప్రభుత్వాన్ని జిల్లా అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్

4లో..

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

## వైన్స్ షాప్ లో దొంగతనానికి వచ్చి హత్య చేసిన దుండగులు

చేవెళ్ళ : షాబాద్ మండల కేంద్రంలో శ్రీ దుర్గా వైన్స్ లో చోరీకి వచ్చిన దుండగులు వైన్స్ లో చొరికి రావడం జరిగింది. వైన్స్ లోనే పని చేస్తూ అందులోని ఎదిరించిన చెగురి బిక్షపతి (30) అనే వ్యక్తి గమనించి అడ్డుకోగా బాటిల్స్ తీసుకొని తలపై గట్టిగా కొట్టడంతో బిక్షపతికి అక్కడికక్కడే మరణించడం జరిగింది అనంతరం దుండగులు సీసీ కెమెరా డివిఆర్ తీసుకొని పారిపోయారు. ఇంక వైన్ షాపులో మందు కాని నగదు కాని ఏమైనా పోయాయ అనే విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు ఇంక పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. క్లూస్ టీమ్ అక్కడికి చేరుకొని విచారణ చేపట్టింది మరియు ఆధారాలు సేకరించింది.

## కిడ్నీ డే సందర్భంగా అవగాహనా ర్యాలీ

శ్రీకాకుళం : వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అవగాహన ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ప్రారంభించారు. ప్రపంచంలో రోజురోజుకి కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారని వైద్యులు తెలిపారు. దీనిని ముందుగానే గుర్తిస్తే చికిత్స అందించడం చాలా సులువన్నారు. శారీరక శ్రమ లేకపోవడం, ఊబకాయం, విపరీతమైన పెయిన్ కిల్లర్స్ వినియోగించడం వల్ల కిడ్నీ వ్యాధులు వస్తాయని వైద్యులు వెల్లడించారు. మధుమేహం, ఊబకాయం, బీపీ ఉన్నవారు ప్రతి మూడు నెలలకు ఒకసారి కిడ్నీ పరీక్షలు చేయించుకుంటే ఉపయోగకరంగా ఉంటుందని వైద్యులు తెలిపారు.

## విశాఖను ప్లాస్టిక్ రహితంగా మార్చాలి

విశాఖపట్నం : విశాఖ పరిశుభ్రతపై సమీక్షా సమావేశం జీవిఎంసీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పాల్గొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లక్ష్యంతో, జీవీఎంసీ కార్పొరేటర్లు, అధికారులు సంబంధిత విభాగాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయారు. చర్చ జరిగింది. నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చడం, సింగిల్-యూజ్ ప్లాస్టిక్ ను నియంత్రించడం, రీసైక్లింగ్ విధానాలను ప్రోత్సహించడం వంటి అంశాలపై చైర్మన్ దృష్టి సారించారు. వేస్ట్ మేనేజ్‌మెంట్ పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటింటి నుండి విభజించిన వ్యర్థాల సేకరణపై చర్యలు, పర్యావరణహిత రీసైక్లింగ్ సెంటర్లు ఏర్పాటుపై చర్చించినట్లు తెలిపారు. డ్రోన్ సర్వేలు ద్వారా అపరిశుభ్ర ప్రదేశాల గుర్తింపు, మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు, -కంపోస్టింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

## సాగునీటికోసం రైతుల రాస్తా రోకో

జనగామ : సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ రోడ్డు పై టైర్లు తగలబెట్టి, పురుగుల మందు డబ్బాతో రైతులే ధర్నా చేసారు. జనగామ జిల్లాలో తమ పంట పొలాలకు సాగు నీరు అందక పంటలు మొత్తం ఎండిపోతున్నాయని వెంటనే సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జనగామ హుస్నాబాద్ రహదారిపై టైర్లు తగలబెట్టి, పురుగుల మందు డబ్బాతో రైతుల ధర్నా, రాస్తా రోకో చేసారు. దాంతో సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పాడింది. సాగునీరు విడుదల చేసేవరకు లేచేది లేదని రైతుల హెచ్చరించారు.

## వివాహిత ఆత్మహత్యాయత్నం

అనంతపురం : అనంతపురం జిల్లా గుత్తి మండలం పరిధి లోని మామూడూరు గ్రామంలో రాధిక అనే మహిళ పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను కుటుంబ సభ్యులు వెంటనే గుత్తి ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం రిఫర్ చేశారు. కుటుంబ కలహాల కారణంగానే రాధిక పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

## రూ. 45లక్షల విలువ గల ఎర్రచందనం స్వాధీనం

తిరుపతి : పుత్తూరు అటవీ ప్రాంతంలో అక్రమ రవాణా చేస్తున్న 112 ఎర్రచందనం దుంగలతో పాటు, రవాణాకు ఉపయోగించిన కారును తిరుపతి ఎర్రచందనం టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకుని, దీనికి సంబంధించి ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్ సుబ్బారాయుడు గారు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ గారి అదేశాల మేరకు డీఎస్పీ(ఆపరేషన్స్) శ్రీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ కేఎస్ కే లింగాధర్ టీమ్ స్థానిక అటవీ అధికారులు వడమాలపేట, నారాయణవనం ఎఫ్బీఓలు కుమారస్వామి, నూర్ అబ్జలాల్ ల సహకారంతో పుత్తూరు మీదుగా నారాయణవనం వరకు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళ్లారు. బుధవారం తిరుమలకుప్పం మెయిన్ రోడ్డులోని రామసముద్రం గ్రామం వద్ద వాహనాలను తనిఖీ చేపట్టారు. వాహనాల తనిఖీలను గమనించిన ఇద్దరు వ్యక్తులు వారి వాహనం దిగి పారిపోడానికి ప్రయత్నించారు. టాస్క్ ఫోర్సు పోలీసులు వెంటనే స్పందించి, వారిని వెంబడించి పట్టుకున్నారు. వాహనం తనిఖీ చేయగా అందులో 112ఎర్రచందనం దుంగలు లభించాయి. వీటి విలువ సుమారు రూ. 45లక్షలు ఉంటుందని అంచనా వేశారు. దుంగలతో పాటు స్మగ్లర్లను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించగా, ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జాతరలో పోకిరీల అసభ్య చేష్టలు..

### - వారించిన మహిళా ఎస్సై జుట్టు పట్టుకొని కొట్టిన యువకులు

విజయనగరం : ఓ జాతరలో అసభ్య నృత్యాలను అడ్డుకున్న మహిళా ఎస్సైపై కొందరు యువకులు దాడిచేసి, ఆమె జుట్టు పట్టుకొని కొట్టి, అసభ్య పదజాలంతో దూషించారు. విజయనగరం జిల్లా వేపాడ మండలం గుడివాడ గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిందీ ఘటన. పోలీసుల కథనం ప్రకారం.. వేణుగోపాలస్వామి జాతర సందర్భంగా గ్రామంలో డ్యాన్స్ కార్యక్రమం నిర్వహించారు. మద్యం మత్తులో ఉన్న కొందరు యువకులు హంగామా చేస్తూ డ్యాన్స్ చేస్తున్న యువతులతో అసభ్యకరంగా ప్రవర్తించారు. అక్కడే విధుల్లో ఉన్న వల్లంపూడి ఎస్సై బి.దేవి వారిని వారించారు. దీంతో మరింత రెచ్చిపోయిన యువకులు ఎస్సైపై దాడిచేశారు. ఆమె జుట్టు పట్టుకుని కొట్టారు. దీంతో ఆమె వారి నుంచి తప్పించుకుని ప్రాణభయంతో పరుగులు తీశారు. సమీపంలోని ఓ ఇంట్లోకి వెళ్లి తలదాచుకున్నారు. అయినా వదలని నిందితులు అక్కడికి కూడా వెళ్లి నానా రభస చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్సైకి గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. మొత్తం 9 మంది నిందితులను అరెస్ట్ చేశారు. మరొకరు పరారీలో ఉన్నాడు.

## ఆడబిడ్డ నిధి పథకానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి వుంది

అమరావతి: మహిళల అభివృద్ధి, సంక్షేమం, సాధికారతకు పెద్దపేట వేసింది చంద్రబాబునాయుడు ప్రభుత్వమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. 1995 నుంచి డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి మహిళాభివృద్ధి సాధికారతకు పెద్దపీట వేసింది టీడీపీ ప్రభుత్వం. 2014-19 మధ్య చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పసుపు - కుంకుమ పథకం క్రింద 96,89,390 మందికి 18,109.47 కోట్లు ఆడపడుచులకుయస్ హెచ్ జి ల ద్వారా పంపిణీ చేసింది. 2019అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం చేయూత స్కీంను ప్రారంభించి లబ్ధిదారులను కుదించారు. ఆడబిడ్డ నిధి పథకానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉండదని అన్నారు.

## వేటగాళ్ల ఉచ్చుకు యువకుడు బలి

చిత్తూరు : గంగవరం మండలం కొత్తపల్లి గ్రామ పొలాల్లో వేటగాళ్ల ఉచ్చుకు యువకుడి ప్రాణం బలైంది. వన్యప్రాణుల వేటకై ఏర్పరిచిన విద్యుత్ తీగ తగిలి కార్తీక్ 22సం ఘటనా స్థలంలోని మృతి చెందాడు. మరో యువకుడు యువరాజ్ తీవ్ర గాయాలు అయ్యాయి. సుందరం అనే రైతు పొలం చుట్టూ వేసిన విద్యుత్ కంచె కాలును తాకడంతో ఘటన జరిగింది. తప్పిపోయిన పాడి ఆవు కోసం వెళ్లి యువకుడు ప్రాణాలు పోగొట్టుకున్నాడు.

## రాములమ్మ ఎంట్రీతో ఇబ్బంది తప్పదా?



మెదక్ : తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీల ఎంపిక కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా పరిస్థితి మారిందట. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ఎంపికలో అధిష్టానం ఒకటి తలిస్తే..జరుగుతున్నది మాత్రం మరొకటి అన్నట్లుగా ఉందట. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాస్త బలహీనంగా కాంగ్రెస్ పార్టీని స్ట్రెంథెన్ చేసేందుకు విజయశాంతికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిందట కాంగ్రెస్ పార్టీ. గత అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ జిల్లాలో బీఆర్ఎస్‌కు ఏడు స్థానాలు వచ్చాయి. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పర్ఫామెన్స్ చాలా వీక్‌గా అనిపించిందట. దీంతో అక్కడ పార్టీని బలోపేతం చేయడం కోసమే..గతంలో మెదక్ ఎంపీగా పనిచేసిన విజయశాంతిని శాసనమండలికి సెలెక్ట్ చేశారట కాంగ్రెస్ పెద్దలు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పార్టీ బలోపేతం కోసం విజయశాంతిని ఎమ్మెల్సీగా సెలెక్ట్ చేస్తే..అక్కడ పార్టీ పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డ చందంగా మారిందనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మెదక్ జిల్లాలోని పటాన్‌చెరు నియోజకవర్గంలో గ్రూపు తగాదాలు పీక్ లెవల్‌కు చేరాయి. ఇక ఇప్పుడు విజయశాంతి ఎంట్రీతో కొత్త గ్రూపు షాప్ అయ్యిందనే చర్చ జరుగుతోంది. విజయశాంతి పేరు ప్రకటన వెలువడగానే మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితా చూసి షాక్ కు గురయ్యానని కామెంట్స్ చేశారు. అయితే విజయశాంతి అంటే ఉమ్మడి మెదక్ జిల్లాలోని సీనియర్లకు ఏమాత్రం గిట్టదట. మంత్రి దామోదర రాజనర్సింహాకు విజయశాంతికి మధ్య ఏమాత్రం పొసగదట. ఇక జగ్గారెడ్డి, విజయశాంతి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుం దనే టాక్ ఉంది. ఎమ్మెల్సీగా విజయశాంతి ఎంపికే చర్చకు దారితీస్తుంటే..మరో ప్రచారం ఆసక్తి రేపుతోంది. త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో విజయశాంతికి ఛాన్స్ ఉంటుందనే టాక్ నడుస్తోంది. ఇదే గనుక జరిగితే పరిస్థితి మరింత క్లిష్టంగా మారేలా ఉందట. ఉమ్మడి మెదక్ జిల్లాలో సీనియర్ నేత దామోదర రాజనర్సింహకు.. విజయశాంతికి మధ్య గ్యాప్ ఉందట. ఇక విజయశాంతికి మంత్రిగా అవకాశం ఇస్తే.. దామోదర రాజనర్సింహ హవా తగ్గే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట. విజయశాంతి కేంద్రంగా కొత్త గ్రూప్ ఏర్పడి మరింత రచ్చ జరిగే అవకాశం లేకపోలేదనే చర్చ జరుగుతోంది.

## ఆర్మూర్ లో ఎండిపోతున్న పంటలు

నిజామాబాద్ : యాసంగి ప్రారంభం నుండి రైతులను కష్టాలు వెంటా డుతున్నాయి. పంటల సాగుకు ప్రకృతి సహకరించకపోవడం తో పాటు, ప్రభుత్వం నుండి వచ్చే పంట సాయం కూడా అందక పోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. అప్పులు తెచ్చి పంటలు సాగు చేస్తే, సాగునీరందక పూర్తిగా పంటలు ఎండిపో వడంతో మేతగా మారాయి. మెట్ట ప్రాంత మైన కోనరావుపేట మండలంలో ప్రధాన పంట సాగు వారి కావడంతో, ఎక్కువగా సాగు చేసేందుకు ఆసక్తి చూపారు. ముఖ్య జలవనరులైన మల్కపేట ప్రాజెక్టుతో పాటు నిమ్మ పెల్లి మూల వాగు ప్రాజెక్టు లపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. రిజర్వాయర్ నిర్మాణం పూర్తయినప్పటికీ ఆశించిన స్థాయిలో నీటి నిలువలు లేకపోవ డంతో పూర్తిగా భూగర్భ జలాలు అడుగంటి పోయి, బోరు బావులు, బోరు మంటు న్నాయి. వాటిపై ఆధారపడి సాగు చేయగా, వాటికి సరిపడా నీరు అందకపోవడంతో మొలకెత్తి దశలోనే ఎండిపోయే పరిస్థితి దాపురించింది. వరి పంట పొలాలను పశువులకు, మేకలకు మేతగా రైతులు వదిలిపెట్టారు. గంపెడాశతో వరి పంటలు సాగు చేస్తే, సాగునీరు లేక ఎండిపోవడంతో, పెట్టుబడులు మీద పడే పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిడ్ మానేరు లో ఆశించినంతగా నీటి నిల్వలు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంతో పూర్తిస్థాయిలో మలకపేట రిజర్వాయర్ను నింపడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టులో నీటి నిలువలు ఉంటే బోరు బావులలో పెరిగి, వరి పంట పొలాలకు సాగినీరు అందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సాగునీరు లేక నిజామాబాద్ మల్కపేట, కనగర్తి, వెంకట్రావుపేట గ్రామాల్లో వరి పంట పొలాలు పూర్తిస్థాయిగా ఎండిపోయాయి. రెండు ఎకరాలు ఎండిపోయింది. యాసంగి పంటపై ఎంతో ఆశతో వరి పంట సాగు చేస్తే సాగునీరు లేక పూర్తిగా ఎండిపోయింది. పంటపై పెట్టిన పెట్టుబడులు మీద పడతాయని భయంతో వాటర్ ట్యాంకులతో నీటిని పట్టిస్తున్నామని, అయినప్పటికీ ఎండ తీవ్రతలు ఎక్కువ ఉండడంతో పంటకు నీరు అందడం లేదు. ఎండిపోయిన పంటలను గుర్తించి ప్రభుత్వం పరిహారం అందించి రైతులను ఆదుకోవాలి. -కొండం మోహన్ రెడ్డి, రైతు నిజామాబాద్

# కొండపర్తి గ్రామానికి మహర్దశ

వరంగల్ : కొండపర్తి.. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని ఆదివాసీ కుగ్రామం. బయటి ప్రపంచంతో పెద్దగా సంబంధాలు లేని చిన్నపాటి పల్లె. అంతగా అభివృద్ధి కూడా ఎరుగని ఆ ఊరు గతేడాది ఆగస్టు 31న కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయింది. గ్రామంలోని ఇళ్లు ధ్వంసం కాగా.. అక్కడి జనాలు కూడా కనీస సదుపాయాలు లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. అక్కడి ప్రజల దీనావస్థను తెలుసుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చలించిపోయారు. ఆ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అప్పటి నుంచి ఆ గ్రామానికి మహర్దశ పట్టుకుంది. గవర్నర్ దత్తత తీసుకోవడం, మంత్రి సీతక్క చొరవ కలిసి రావడంతో ఆ ఊరు అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. గ్రామాన్ని సంపూర్ణ అభివృద్ధి వైపు అడుగులు వేయించాలన్న గవర్నర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, ఐటీడీఏ అధికారులు గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కార్యాచరణ ప్రారంభించారు. ఈ మేరకు నిరుడు గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టగా.. అందులో పూర్తయిన కొన్ని పనులను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంగళవారం తన చేతుల మీదుగా ప్రారంభించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కొండవర్తి అనే కుగ్రామంలో కనీస సౌకర్యాలు లేక అక్కడి జనాలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామంలో మొత్తంగా 68 కుటుంబాలు ఉండగా.. 324 మంది జనాభా ఉన్నారు. కాగా జాతీయ రహదారికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోనే ఉన్నప్పటికీ కొండపర్తి గ్రామానికి సరైన రవాణా మార్గం లేదు. దాదాపు ఐదేళ్ల కిందట గిరిజన సంక్షేమశాఖ రూ.కోటి అంచనా వ్యయంతో తారు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టినప్పటికీ అటవీశాఖ అభ్యంతరం వ్యక్తం చేయడంతో పనులు ఆగిపోయారు. దీంతో గ్రామానికి రోడ్డు సౌకర్యం కరువైంది. అంతేగాకుండా గ్రామంలో మురుగుకాల్వలు కూడా లేక జనాలు ఇబ్బందులు పడాల్సి వచ్చేది. దశాబ్దాల కిందట నిర్మించిన భవనం లోనే అక్కడ స్కూల్ నడిపిస్తుండగా.. అది కూడా శిథిలావస్థకు చేరింది. దీంతో ఇక్కడి ప్రజలు అష్టకష్టాలు పడాల్సి వచ్చేది 2024 ఆగస్టు 31న కురిసిన భారీ వర్షాలు, టోర్నడో కారణంగా కొండపర్తి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎకరాల మేర చెట్లన్నీ నేలకూలాయి. అదే సమయంలో కొండపర్తి గ్రామంలో 18 ఇళ్లు కూడా ధ్వంసమయ్యాయి. ఒకేచోట పెద్ద ఎత్తున చెట్లు నేలకూలడం, అది కాస్త రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో స్థానిక మంత్రి సీతక్క, జిల్లా అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆ సమయంలోనే కొండపర్తి గ్రామాన్ని సందర్శించి, అక్కడి ఇబ్బందులను గుర్తించారు. కాగా కొండపర్తి దీనావస్థ తెలుసుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆ గ్రామాన్ని దత్తత తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు అదే విషయాన్ని ప్రకటించి, గ్రామంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించేలా ఆఫీసర్లకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో అధికారులు గ్రామాన్ని సందర్శించి, అక్కడున్న సమస్యలన్నింటినీ గుర్తించారు. ఆ తరువాత గవర్నర్ ఆదేశాల మేరకు అభివృద్ధి పనులకు కార్యాచరణ రూపొందించారు. అభివృద్ధి బాట పట్టించడంలో భాగంగా మొదట గ్రామస్తులందరికీ పక్కా ఇళ్లు కట్టించే పనికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో రెండే పక్కా ఇళ్లు ఉండగా.. మిగతా వారందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నారు. రూ.68 లక్షలు వెచ్చి రెడ్కో ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. గ్రామంలో అన్ని వీధులకు సిమెంట్ రోడ్లు, మురుగు కాల్వలు ఏర్పాటు చేస్తున్నారు. రూ.70 లక్షలతో రెండు కమ్యూనిటీ భవన నిర్మాణాలు ప్రారంభించారు. గ్రామంలోని పురుషులు, మహిళలను ఐదు టీమ్లుగా విభజించి, విస్తరాకుల తయారీ, కుట్లు, అల్లికలు, శానిటరీ వస్తువులు, మసాలల తయారీపై శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్థానిక మంత్రి సీతక్కతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రూ.35 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ బిల్డింగ్ ను ప్రారంభించారు. అందులోనే మహిళలు, యువతకు వృత్తి, నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. రూ.10 లక్షలు వెచ్చించి శిథిలావస్థలో ఉన్న పాఠశాలకు రిపేర్లు చేసి ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్ ను ప్రారంభించారు. రూ. 6.50 లక్షలతో ఏర్పాటు చేసిన కుమ్రం భీం, బిర్సాముండా విగ్రహాలను ఆవిష్కరించారు. 300 ఎకరాల భూమికి సాగు నీరు అందేలా ఇందిరా జలప్రభ పథకం కింద వేసిన బోర్లను గవర్నర్, మంత్రి సీతక్క కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమయ్యారు.

# మరింత పెరిగిన హెచ్ఎండీఏ పరిధి

హైదరాబాద్ : హైదరాబాద్ విస్తరణపై ఫోకస్ పెట్టిన రేవంత్ సర్కార్ తాజాగా హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ పరిధిని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఊఓఆం స్థానంలో కొత్తగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌ను తీసుకొచ్చింది. హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు చుట్టూ.. తెలంగాణ ముఖచిత్రం మార్చేలా రీజనల్ రింగు రోడ్డు ప్రాజెక్టు పట్టాలెక్కిస్తుండటంతో భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని నగర పరిధిని విస్తరించారు. అందులో భాగంగానే హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం హెచ్ఎండీఏ విస్తీర్ణం 7,257 చదరపు కిలోమీటర్లు ఉంది. 7 జిల్లాలు, 74 మండలాలు, సుమారు 1000 గ్రామపంచాయతీలు, ఎనిమిది కార్పొరేషన్లు, 38కి పైగా మన్సిపాలిటీలు హెచ్ఎండీఏ పరిధిలో ఉన్నాయి. తాజాగా.. మరో 3 వేల చదరపు కిలోమీటర్లు విస్తరస్తూ.. హెచ్ఎంఆర్ పరిధిని 10,472.72 చదరపు కిలోమీటర్లగా నిర్ణయించారు. హెచ్ఎంఆర్ పరిధిలో 11 జిల్లాలు, 104 మండలాలు, 1355 రెవెన్యూ గ్రామాలు ఉండనున్నాయి. ప్రస్తుతం ఉన్న ఊఓఆం పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలు ఉన్నాయి. వీటితో పాటుగా కొత్తగా నల్గొండ, వికారాబాద్, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాలను చేర్చారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌లో రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 533 రెవెన్యూ గ్రామాలున్నాయి. అతి తక్కువగా నాగర్‌కర్నూల్ జిల్లాలో మూడు గ్రామాలు మాత్రమే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే హెచ్ఎండీఏ పరిధిలో రెవెన్యూ గ్రామాలు ఉండగా.. వాటికి అదనంగా కొత్త గ్రామాలు హెచ్ఎంఆర్‌లో కలిపారు. జిల్లాల వారీగా గ్రామాలు చూసుకుంటే.. రంగారెడ్డి జిల్లాలో 533, మేడ్చల్- మల్కాజిగిరి163, యాదాద్రి-భువనగిరి 162, సంగారెడ్డి 151, మెదక్ 101, సిద్దిపేట 74, హైదరాబాద్ 64, వికారాబాద్ 54, నల్గొండ 31, మహబూబ్ నగర్ 19, నాగర్ కర్నూల్ 3 గ్రామాలతో కలిపి మె?త్తం 1,355 గ్రామాలు హెచ్ఎంఆర్ పరిధిలో ఉండనున్నాయి. కొత్తగా ఏర్పాటు చేసే హెచ్ఎంఆర్ పరిధితో ఆయా మండలు, గ్రామాల్లో భూములకు రెక్కలు రానున్నాయి. నగర శివారు ప్రాంత భూములకు ఇప్పటికే డిమాండ్ లక్షలు, కోట్లలో ఉండగా.. కొత్తగా చేరే మండలాల్లో భూముల ధరలు ఆకాశాన్ని తాకే ఛాన్స్ ఉంది.

**డబుల్ డెక్కర్ కారిడార్**

హైదరాబాద్ నగరం విశ్వనగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. నగరంలో ట్రాఫిక్ ప్రధాన సమస్య కాగా.. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఇప్పటికే నగరంలో కొత్త ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు నిర్మించారు. ఇక ఉత్తర తెలంగాణ ప్రజలు హైదరాబాద్ నగరంలోకి ఈజీగా చేరుకునేందుకు జాతీయ రహదారి 44పై సికింద్రాబాద్ జంక్షన్ ప్యారడైజ్ నుంచి తాడ్‌బండ్ జంక్షన్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీఫాం వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు సిద్ధమయ్యారు. సీఎం రేవంత్ ఇప్పటికే ఈ పనులకు శంకుస్థాపన చేశారు. తాజాగా ప్రాజెక్టులో మరో ముందడుగు పడింది. ఈ ఎలివెటేడ్ కారాడార్ నిర్మాణంలో భాగంగా.. బేగంపేట వద్ద సొంరగం నిర్మించాల్సి ఉంది. ఈ టన్నెల్ మార్గం పనులకు ఎయిర్‌పోర్టు అథారిటీ నుంచి తాజాగా గ్రీన్ సిగ్నల్ వచ్చింది. మొత్తం కారిడార్ పొడవు 5.40 కిలోమీటర్లు కాగా.. ఇందులో టన్నెల్ మార్గం 0.6 కిలోమీటర్లు ఉండనుంది. బోయినపల్లి కూడలి నుంచి బాలంరాయి రోడ్డును కనెక్ట్ చేస్తూ ఈ సొరంగ మార్గం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఎలివేటెడ్ కారిడార్ కోసం ప్రైవేటు ఆస్తులను అధికారులు గుర్తించారు. త్వరలో బాధితులకు నష్టపరిహారం అందజేయనున్నారు. రోడ్డుకు రెండు వైపులా 200 మీటర్ల వరకు వెడల్పు చేయాల్సి ఉంది. దీంతో ఆ మేరకు ఆస్తులను అధికారులు గుర్తించారు. కంటోన్మెంట్‌లో రక్షణశాఖ ఆస్తులను కూడా హెచ్ఎండీఏకు అప్పగించే ప్రక్రియ జరుగుతోంది. కాగా, నేషనల్ హైవే 44పై రూ.1,580 కోట్ల వ్యయంతో ఈ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి తాడ్‌బండ్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీ ఫామ్ రోడ్డు వరకు 5.40 కిలోమీటర్ల డబుల్డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్, జేబీఎస్ నుంచి శామీర్‌పేట ఔటర్ రింగు రోడ్డును కలుపుతూ 18.1 కిలోమీటర్ల మేర మరో ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు.

ఈ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యకు చెక్ పడనుంది. మేడ్చల్, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ రూట్లలో వెళ్లే వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పనున్నాయి. ప్రస్తుతం నగరం నుంచి బయటకు వచ్చి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే 3 నుంచి 4 గంటలకు పైగా సమయం పడుతోంది. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో సికింద్రాబాద్ నుంచి నాగ్‌పూర్ జాతీయ రహదారి వైపు ప్రయాణికుల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి.

## ఇంటర్ పరీక్షల్లో తప్పులు

హైదరాబాద్ : తెలంగాణలో మార్చి 5వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. ప్రశాంతంగానే పరీక్షలు జరుగుతున్నాయి. ఒక నిమిషం నిబంధన ఎత్తివేయంతో విద్యార్థుల్లో టెన్షన్ పోయింది. అయితే ఈ సారి పరీక్షల్లో వరుసగా తప్పులు వస్తున్నాయి. దీంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రశ్నపత్రాల్లో అనేక తప్పులు గుర్తించబడ్డాయి, దీనివల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలు గతంలోనూ (ఉదా., 2019లో) చూసినట్లే మళ్లీ తలెత్తాయి, ఇంటర్ బోర్డు నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ప్రశ్నపత్రాల్లో అక్షర దోషాలు: మార్చి 11 జరిగిన ఫస్ట్ ఇయర్ బోటనీ, మ్యాథ్స్ పేపర్‌లలో చిన్నచిన్న తప్పులు గుర్తించారు. ఇంటర్ బోర్డు ఈ తప్పులను సవరించి విద్యార్థులకు తెలపాలని ఆదేశించింది. ముద్రణ లోపాలు: ఇంగ్లిష్ ప్రశ్నపత్రంలో 4, 5 పేజీల్లో మసకగా ముద్రణ జరిగిందని, దీనివల్ల ప్రశ్నలు స్పష్టంగా కనిపించలేదని తెలిపింది. దీనికి బోర్డు మార్కులు కేటాయిస్తామని ప్రకటించింది. ఆరు తప్పులతో తిప్పలు: మార్చి 12న ప్రశ్నపత్రాల్లో ఆరు తప్పులు గుర్తించారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత సవరణలు చేయాలని బోర్డు సూచించడంతో విద్యార్థులు ఒత్తిడికి గురయ్యారు.

గతంలోనూ సమస్యలు:

2019లో పరీక్షలకు హాజరైనా ఆబ్సెంట్‌గా చూపడం, 900కు పైగా మార్కులు వచ్చినా ఫెయిల్ చేయడం వంటి తప్పిదాలు జరిగాయి, ఇవి ఇప్పటికీ పూర్తిగా సరిదిద్దబడలేదని సూచనలు ఉన్నాయి. హాల్ టికెట్ జారీలో లోపం: జనవరి 30, 2025న ఫీజు చెల్లించినా హాల్ టికెట్లు జారీ చేయకపోవడం, సాంకేతిక సమస్యల కారణంగా జనరేట్ కాకపోవడంతో విద్యార్థులను అనుమతించాలని బోర్డు ఆదేశించింది.

ఈ తప్పుల వల్ల విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారు. ముఖ్యంగా పరీక్ష సమయంలో సవరణలు చేయాలని చెప్పడం వారిపై ఒత్తిడిని పెంచుతోంది. ఇంటర్ బోర్డు తప్పులను గుర్తించి, సంబంధిత ప్రశ్నలకు మార్కులు కేటాయించడం లేదా సవరణలు జారీ చేయడం వంటి తాత్కాలిక చర్యలు తీసుకుంటోంది. అయితే, ఈ సమస్యలు పునరావృతం కాకుండా నిరోధించడానికి ప్రశ్నపత్రాల తయారీ, ముద్రణ, మరియు హాల్ టికెట్ జారీలో కఠిన నాణ్యతా నియంత్రణ అవసరమని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

## గాంధీ ఆసుపత్రిలో ఆగిన లిఫ్ట్

సికింద్రాబాద్ : గాంధీ ఆసుపత్రిలో లిఫ్ట్ లో సాంకేతిక లోపం తలెత్తడంతో అరగంట పాటు రోగులు, సహాయకులు లిఫ్ట్ లోనే చిక్కుకుపోయారు. లిఫ్టులో 15 మంది రోగుల సహాయకులు, ఒక రోగి అరగంట పాటు లిఫ్ట్ లోనే ఉండడంతో రోగుల బంధువులు ఆందోళనకు గురయ్యారు. దాదాపు అరగంట సేపు తర్వాత లిఫ్ట్ మెకానిక్ చేసిన మరమత్తుతో 15 మంది రోగుల సహాయకులు ఒక రోగి లిఫ్ట్ నుంచి సురక్షితంగా బయటకు వచ్చారు. గాంధీ ఆస్పత్రి ప్రధాన భవనంలో నాలుగో నెంబర్ లిఫ్ట్ సాంకేతిక కారణాలతో ఆరవ అంతస్తు వద్ద మధ్యలోనే ఆగిపోయింది. దాదాపు అరగంటసేపు లిఫ్ట్ ఇరుక్కున్న తాము తీవ్ర ఆందోళన చెందామని వారు తెలిపారు. గాంధీ ఆసుపత్రిలో లిఫ్ట్ ల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని రోగులు సహాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దివ్యాంగురాలికి "మల్లెల గ్రూప్స్" చేయూత

ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణం, కలుగొట్ల రోడ్డు ఎస్సీ కాలనీలో నివాసం ఉండుచున్న దివ్యాంగురాలైన యం. శ్యామల కు ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసీసీ) రాష్ట్ర కార్యదర్శి, మల్లెల గ్రూప్స్ అధినేత డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు గారి తనయుడు మల్లెల జీవన్ సుశీల్ టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న తో కలిసి గురువారం పండ్ల వ్యాపారం నిర్వహణకు పదివేల రూపాయలను ఆర్థిక సాయం అందించి చేయూతనిచ్చారు. వివరాల్లోకెళితే... ఎస్సీ కాలనీకి చెందిన దివ్యాంగురాలు శ్యామల తల్లిదండ్రులు అనారోగ్యం పాలై కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. దివ్యాంగురాలు శ్యామల కు వస్తున్న ప్రభుత్వ పింఛన్ కుటుంబ పోషణకు సరిపోవడం లేదు. దీంతో ఆ అమ్మాయి పండ్ల వ్యాపారం చేయాలని ఆలోచించి మానవతావాది అయిన మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు కు ఆర్థిక సాయం అందించాలని కోరింది.

# కాలుష్యానికి కేరాఫ్‌గా దేశం మారుతోందా?



న్యూఢిల్లీ : దేశం కాలుష్యానికి కేరాఫ్‌గా మారుతోందా.. దేశంలో గాలి నాణ్యత వేగంగా పడిపోతుందా అంటే పర్యావరణ నివేదికలు అదే చెబుతున్నాయి. రోజు రోజుకూ దేశంలో కాలుష్య తీవ్రత పెరుగుతోంది. గాలి నాణ్యత పడిపతోంది. ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరాలు 20 ఉండగా, అందులో 13 దేశాలు భారత్‌లోనే ఉండడం గమనార్హం.

ప్రపంచంలోని అత్యంత కాలుష్య నగరాల జాబితాలో భారత్ ఒక ప్రముఖ స్థానంలో ఉంది. 2024లో స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ సంస్థ ఎఖింతితీ విడుదల చేసిన 'వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్' ప్రకారం, ప్రపంచంలోని టాప్ 20 కాలుష్య నగరాల్లో 13 భారతదేశంలోనివే ఉన్నాయి. ఈ జాబితాలో మేఘాలయలోని బైర్నీహాట్ అగ్రస్థానంలో నిలిచింది. దేశ రాజధాని ఢిల్లీప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధానిగా గుర్తింపు పొందింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే చాలా ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

భారత్‌లోని 13 కాలుష్య నగరాలు

బైర్నీహాట్(మేఘాలయ) అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది.

ఢిల్లీ అత్యంత కాలుష్య రాజధానిగా రికార్డు సష్టించింది.

ముల్లన్‌పూర్ (పంజాబ్)

ఫరీదాబాద్ (హర్యానా)

లోనీ(ఉత్తరప్రదేశ్)

న్యూఢిల్లీ

గురుగ్రామ్(హర్యానా)

గంగానగర్(రాజస్థాన్)

గ్రేటర్ నోయిడా(ఉత్తరప్రదేశ్)

భివాడీ(రాజస్థాన్)

ముజఫ్ఫర్‌నగర్(ఉత్తరప్రదేశ్)

హనుమాన్‌గఢ్ (రాజస్థాన్)

నోయిడా (ఉత్తరప్రదేశ్)

ఈ రిపోర్ట్‌లో కాలుష్య స్థాయిలను ఖఓ2.5 (పార్టిక్యులేట్ మ్యాటర్ 2.5) ఆధారంగా కొలుస్తారు. ఖఓ2.5 అనేది 2.5 మైక్రోమీటర్ల కంటే చిన్న కణాలను సూచిస్తుంది, ఇవి ఊపిరితిత్తుల్లోకి, రక్తప్రవాహంలోకి చొచ్చుకుపోయి శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. భారత్‌లో సగటు ఖఓ2.5 స్థాయి 2024లో 50.6 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్‌గా నమోదైంది, ఇది 2023లో 54.4తో పోలిస్తే 7% తగ్గినప్పటికీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన సురక్షిత స్థాయి (5 మైక్రోగ్రామ్స్) కంటే ఇంకా 10 రెట్లు ఎక్కువగా ఉంది. ఢిల్లీలో సగటు ఖఓ2.5 స్థాయి 91.6 మైక్రోగ్రామ్స్‌గా ఉంది. ఇది చిఊఖా సురక్షిత పరిమితి కంటే దాదాపు 18 రెట్లు ఎక్కువ.

కాలుష్యానికి కారణాలు..

భారత్‌లో కాలుష్యం పెరగడానికి ప్రధాన కారణాలు:

వాహన ఉద్గారాలు: ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్ వంటి నగరాల్లో ట్రాఫిక్ సాంద్రత వల్ల ఎక్కువ కాలుష్యం.

పారిశ్రామిక కాలుష్యం: ఫరీదాబాద్, భివాడీ వంటి ప్రాంతాల్లో పరిశ్రమల నుండి వెలువడే ఉద్గారాలు.

పంటల అవశేషాల దహనం: పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో స్టబుల్ బర్నింగ్ వల్ల ఉత్తర భారతదేశంలో కాలుష్యం పెరుగుతోంది.

నిర్మాణ ధూళి: వేగంగా అభివద్ధి చెందుతున్న నగరాల్లో నిర్మాణ కార్యకలాపాలు.


వాతావరణం: శీతాకాలంలో ఉష్ణోగ్రత తలక్రిందులు కావడం వల్ల కాలుష్య కణాలు గాలిలో చిక్కుకుంటాయి.

ఆరోగ్య ప్రభావం

భారత్‌లో వాయు కాలుష్యం ఒక తీవ్రమైన ఆరోగ్య సంక్షోభంగా మారింది. ఇది సగటు జీవిత కాలాన్ని 5.2 సంవత్సరాలు తగ్గిస్తుందని అంచనా. లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ అధ్యయనం ప్రకారం, 2009?2019 మధ్య ఏటా సుమారు 15 లక్షల మరణాలు ఖఓ2.5 కాలుష్యంతో సంబంధం కలిగి ఉన్నాయి.ప్రపంచంలోని టాప్ 20 కాలుష్య నగరాల్లో 13 భారత్‌లో ఉండటం ఆందోళనకరం. ఢిల్లీ వంటి రాజధాని నగరం కాలుష్యంతో కొట్టుమిట్టాడుతుంటే, బైర్నీహాట్ వంటి చిన్న పట్టణాలు కూడా ఈ జాబితాలో చేరడం వాయు కాలుష్య సమస్య విస్తృతిని చూపిస్తోంది. ప్రభుత్వం 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్' వంటి చర్యలు చేపడుతున్నప్పటికీ, కఠిన నియంత్రణలు, ప్రజల సహకారం లేకుండా ఈ సమస్యను అధిగమించడం కష్టం. వాయు కాలుష్యాన్ని తగ్గించడం కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.

# ఆర్టిఫిషియల్ హార్ట్ తో 100 రోజులు

న్యూఢిల్లీ : వైద్య చరిత్రలో మరో అద్భుతం చోటు చేసుకుంది. కృత్రిమ గుండెతో ఓ వ్యక్తి ఏకంగా వంద రోజులు జీవించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. గుండె దాత కోసం ఎదురు చూస్తున్న ఆస్ట్రేలియాకి చెందిన 40 ఏళ్ల రోగికి వైద్యులు కృత్రిమ టైటానియం గుండెను అమర్చారు. అయితే అతడు 100 రోజులు జీవించాడు. ఈ సాంకేతికతతో ఇప్పటివరకు ఎక్కువ కాలం జీవించిన వ్యక్తి అతడే. గత ఏడాది నవంబర్‌లో సిడ్నీలోని సెయింట్ విన్సెంట్ హాస్పిటల్‌లో సదరు రోగికి కృత్రిమ టైటానియం గుండెను వైద్యులు ఇంప్లాంట్ చేశారు. అయితే ఈ నెల ప్రారంభంలో గుండె దాత దొరకడంతో అప్పటి వరకు ఆ రోగి కృత్రిమ గుండెతో బతికేలా వైద్యులు చికిత్స అందించారు. తీవ్రమైన గుండె వైఫల్యంతో బాధపడుతున్న ఆ వ్యక్తి ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నాడని సెయింట్ విన్సెంట్ హాస్పిటల్, మోనాష్ విశ్వవిద్యాలయం, ఈ పరికరం వెనుక ఉన్న యుఎస్-ఆస్ట్రేలియన్ కంపెనీ బివాకర్ మీడియాకు తెలిపారు. గుండె వైఫల్యంతో బాధపడుతున్న వ్యక్తులకు కృత్రిమ హృదయం దీర్ఘకాలిక ఎంపికను అందించగలదనే సంకేతంగా ఈ పరికరం అతని ప్రాణం ఇంత కాలం నిలబెట్టగలిగింది. అయితే ఈ పరికరం ఇంకా ట్రయల్ దశలో ఉంది. సాధారణ ఉపయోగం కోసం ఇంకా ఆమోదించబడలేదని వైద్యులు తెలిపారు. ఃతిఎంఅూఖీ (ఆర్టిఫిషియల్ గుండె) వ్యవస్థాపకుడు, ఆస్ట్రేలియన్ బయో ఇంజనీర్ డేనియల్ టిమ్స్.. తన తండ్రి గుండె జబ్బుతో మరణించిన తర్వాత ఈ పరికరాన్ని కనిపెట్టాడు. తాజాగా ఓ రోగి దీని ఆధారంగా 100 రోజులు బ్రతకం చూసి దశాబ్దాల తన కృషి ఫలించడం చూడటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. మా ఆర్టిఫిషియల్ హార్ట్ పై నమ్మకం ఉంచినందుకు రోగికి, అతని కుటుంబానికి ఃతిఎంఅూఖీ బృందం కృతజ్ఞతలు తెలుపుతోందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. వారి ధైర్యం లెక్కలేనన్ని రోగుల ఈ ప్రాణాలను రక్షించే సాంకేతికతను పొందడానికి మార్గం సుగమం చేస్తుందని అన్నారు ఆర్టిఫిషియల్ గుండె అనేది టోటల్ ఆర్టిఫిషియల్ హార్ట్. ఇందులో ఒకే కదిలే భాగం ఉంటుంది. ఇది అయస్కాంతాల ద్వారా ఉంచబడే లెవిటేటెడ్ రోటర్. దీని పేరు మాదిరిగి ఇది టైటానియంతో నిర్మించబడింది. ఇది శరీరానికి, ఊపిరితిత్తులకు రక్తాన్ని పంప్ చేస్తుంది. గుండె రెండు జఠరికల పనిని ఇది చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి




సంవత్సరం 18 మిలియన్ల మంది హృదయ సంబంధ వ్యాధులతో మరణిస్తున్నారు. దాతల కోసం వెయిటింగ్ లిస్టులో కొట్టుమిట్టాడుతున్న ఎక్కువ మందిని కాపాడటానికి ఈ పరికరాన్ని ఉపయోగించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు. అమెరికా ఆరోగ్య శాఖ ప్రకారం 2024 లో దాదాపు 3,500 మందికి గుండె మార్పిడి జరిగింది. అదే సంవత్సరం దాదాపు 4,400 మంది వెయిటింగ్ లిస్టులో చేరారు. ఆర్టిఫిషియల్ గుండె.. గుండె మార్పిడికి పూర్తిగా కొత్త ఆశలకు నాంది పలికిందని అన్నారు. రాబోయే దశాబ్దంలో దాత గుండె కోసం వేచి ఉండలేని రోగులకు లేదా దాత గుండె అందుబాటులో లేనప్పుడు కృత్రిమ గుండె ప్రత్యామ్నాయంగా మారడాన్ని మనం చూస్తాం' అని ఆస్ట్రేలియన్ రోగి కోలుకోవడాన్ని పర్యవేక్షిస్తున్న క్లినికల్ ట్రయల్స్ కోసం పరికరాన్ని సిద్ధం చేయడంలో పాల్గొన్న వైద్యుడు హేవార్డ్ అన్నారు. ఈ పరికరాన్ని ఇప్పటికే యునైటెడ్ స్టేట్స్‌లో ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రారంభ సాధ్యాసాధ్య అధ్యయనంలో పరీక్షించారు. దీనిలో భాగంగా ఐదుగురు రోగులు ఈ పరికరాన్ని విజయవంతంగా అమర్చారు. మొదటిది గత జూలైలో, టెక్సాస్ మెడికల్ సెంటర్‌లో శస్త్రచికిత్స సమయంలో ఎండ్-స్టేజ్ గుండె వైఫల్యంతో బాధపడుతున్న 58 ఏళ్ల వ్యక్తికి ఇంప్లాంట్ చేశారు. దాత అందుబాటులోకి వచ్చే వరకు అది అతన్ని ఎనిమిది రోజులు సజీవంగా ఉంచింది. ఇలా ఈ అధ్యయనంలో మరో నలుగురు రోగులకు అమర్చారు. ఈ ట్రయల్ 15 మంది రోగులకు అమర్చాలని వైద్యులు భావిస్తున్నారు.

# సాగు నీటి కోసం మధురా నగర్ చౌరస్తాలో రైతుల ధర్నా..

## - రైతుల ధర్నాకు బీఆర్ఎస్ నాయకుల మద్దతు

## - రైతులకు మద్దతు తెలిపేందుకు బయలు దేరిన మాజీ ఎమ్మెల్యేను అరెస్టు చేసిన పోలీసులు




చొప్పదండి : 'ఒక్క తడికి నీరిస్తే పంటలు పండేవి. నోటికాడి బుక్క నేలపాలైందని,కనికరం లేని సర్కారును మునుపెన్నడూ చూడలేదు' అంటూ పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం సాగునీళ్లు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డెక్కిన రైతులు..కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంకు చెందిన రైతులు, గంగాధర మండలం మధురనగర్ చౌరస్తాలో జాతీయ రహదారిపై గురువారం ధర్నా నిర్వహించారు. ఈ దర్నాలో చొప్పదండి నియోజకవర్గంలోని దాదాపు వంద మందికి పైగా రైతులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాగునీటి కోసం ఆందోళనకు దిగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ధర్నాకు మద్దతుగా చొప్పదండి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ బయలు దేరగా ఆయనను గృహ నిర్భంధం చేసారు.నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మద్దతూ తెలుపుతూ వారితో పాటు రోడ్డుపై బైటయించేందుకుప్రయత్నించగా పోలీసులు చెదర గొట్టి బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసారు.ఎల్లంపల్లి నుండి నారాయణపూర్ చెరువులోకి నీటిని నింపి తద్వారా కాలువల ద్వారా నీటిని సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నీరందకపోతే దాదాపు వేలాది ఎకరాలలో పంట నష్టపోతామని రైతులు వాపోయారు.నీళ్లు వదలకపోతే కరీంనగర్ కలెక్టరేట్, ఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ధర్నాలో పాల్గొన్న రైతుల ఆందోళనను పోలీసులు జోక్యం చేసుకుని విరమింపజేశారు.

**నిరసన తెలిపేందుకు వెళితే అరెస్టు చేస్తారా**

**- చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

ముందుచూపు లేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధతతో కాళేశ్వరం జలాలు సకాలంలో అందించక పోవడంతోనే రైతులకు ఈ దుస్థితి వచ్చిందని, కాళేశ్వరం జలాలు విడుదల చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అక్కస్సుతో రేవంత్ రెడ్డి రైతులను అరిగోస పట్టిస్తున్నాడని చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఈ సందర్భంగా మండిపడ్డారు.పదేండ్లుగా నీటి కరువును చూడలేదని, జలాశయాల్లో నీరు ఉన్నా ఇవ్వలేని దద్దమ్మ సర్కారు అంటూ మండిపడ్డారు.ఎండిన పంటలకు తక్షణమే ఎకరాకు 20 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ రోజున రైతాంగమంతా ముక్తకంఠంతో ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని గట్టిగా కోరుకుంటున్నారన్నారు. ఆయన పాలనలోననే వ్యవసాయం ఒక స్వర్ణ యుగంగా మారిందని రైతులే మాట్లాడుకుంటున్నారని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చివరి ఆయకట్టు వరకు నీరు ఇస్తా అని ప్రగల్బాలు పలికాడని,ఈ రోజు అడిగితే రైతులను దాబాయిస్తున్నాడనిమండిపడ్డాడు.నువ్వు మేడిపల్లి సత్యం కాదని మేడిపల్లి అసత్యం అని ఎద్దేవ చేశారు.ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే రైతులను దాబాయించడం కాదని గ్రామాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం ఇవ్వాలన్నారు.త్వరలో ఎండిపోయిన పంటలపై రైతులకు బాసటగా నిలిచేందుకు కార్యక్రమం రూపొందిస్తున్నామన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాలను తిరిగి రైతులకు అండగా నిలుస్తామన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మా నాయకులు హరీష్ రావు కేటీఆర్ సిద్ధమవుతున్నారని అన్నారు.ఎద్దు ఏడ్చిన వ్యవసాయం,రైతు ఏడ్చిన రాజ్యం నిలువలేదన్నారు.కాంగ్రెస్ సర్కారు అబద్దాలతో కాలం గడుపుతోందని విమర్శించారు.రానున్న రోజుల్లో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అంటేనే తరిమితరిమి కొట్టే దుస్థితి తెచ్చుకొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాజకీయాల్లో వందశాతం సక్సెస్ రేట్

పిఠాపురం : పవన్ కళ్యాణ్.. నిన్నటి వరకు నిలకడ లేని మనిషి.. సరైన ఆలోచన లేని నాయకుడు.. రాజకీయాల్లో రాణించలేడంటూ మాటలు పడ్డ వ్యక్తి.. అది గతం.. ప్రస్తుతం సీన్ మారింది. నేడు ఏపీ రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ రియల్ హీరో. అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల కోసం నిలబడిన వ్యక్తి.. ఎటువంటి స్వార్థం లేకుండా ప్రజల కోసం పోరాడిన వ్యక్తి.. నిన్నటివరకు హేళన చేసిన నాయకులే ఆయన రాజకీయ చాతుర్యానికి జై కొడుతున్న పరిస్థితి. ఎంతోమంది ఎన్ని విమర్శలు చేసినా కుంగిపోకుండా ముందుకు సాగిన నాయకుడు పవన్ కళ్యాణ్. 175 అసెంబ్లీ స్థానాలున్న ఏపీలో జనసేన 21 స్థానాల్లో పోటీచేసింది. పవన్ కళ్యాణ్ తక్కువ సీట్లు తీసుకున్నారంటూ ఎంతోమంది ఎగతాళి చేసినా.. రాష్ట్రభవిష్యత్తు కంటే తనకు ఎమ్మెల్యే సీట్లు ముఖ్యం కాదంటూ అన్ని విమర్శలను తిప్పికొట్టారు. జనసేన 21 స్థానాల్లో కనీసం 10 కూడా గెలవదంటూ వైసీపీ హేళన చేసింది. పవన్‌కళ్యాణ్‌ను పిఠాపురంలో ఓడించేందుకు ఎన్నో కుట్రలు పన్నారు. అయినప్పటికీ పవన్ కళ్యాణ్ మాత్రం తన లక్ష్యం కోసం ముందుకు కదిలారు. దీంతో వైసీపీకి ఏపీలో నామరూపాలు లేకుండా చేయడంలో పవన్ కళ్యాణ్ కీలకపాత్ర పోషించారు. అసెంబ్లీలో అడుగుపెట్టలేవంటూ పవన్ కళ్యాణ్‌ను వైసీపీ నాయకులు విమర్శించారు. జనసేనకు రాజకీయ భవిష్యత్తు లేదంటూ ఎగతాళి చేశారు. అయితే తాను అసెంబ్లీలో అడుగుపెట్టి తీరుతానని.. ప్రజల కోసం మరింత ఉత్సాహంగా పోరాడానంటూ పవన్ కళ్యాణ్ పదేపదే చెబుతూ వచ్చారు. ఈ విషయంలో ప్రజలను పవన్ కళ్యాణ్ కన్విన్స్ చేశారన్నది ఫలితాలు స్పష్టంచేస్తున్నాయి. జీవితంలో తాను ఎక్కువుగా విజయాలను చూడలేదని.. తొలిప్రేమ తర్వాత విజయాలను చూసిన దాఖలాలు లేవంటూ పలు రాజకీయ సభల్లోనూ ప్రసంగిస్తూ వచ్చారు. ఈ విషయం ప్రజలను బాగా ఆకట్టుకున్నట్లు తెలుస్తోంది. జనసేన పోటీచేస్తున్న అన్ని స్థానాల్లో గెలిపించాలంటూ ప్రజలను కోరారు. పవన్ కళ్యాణ్ కోరికను ఏపీప్రజలు నెరవేర్చారు. 21 స్థానాల్లో జనసేన అభ్యర్థులను గెలిపించారు. దీంతో తొలిప్రే మ తర్వాత తాను చూసిన అతిపెద్ద విజయమంటూ పవన్ కళ్యాణ్ ఫలితాల తర్వాత పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పోటీచేసి న అన్ని స్థానాల్లో విజయం సాధించి వందశాతం సక్సెస్ రేటుతో పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోనూ పవర్‌స్టార్ అని నిరూపించుకున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు బ్యాక్ టు పెవిలియన్

హైదరాబాద్ : తెలంగాణ పాలిటిక్స్‌లో ఆసక్తికర ఇన్సిడెంట్స్ చోటు చేసుకుంటున్నాయి. అసెంబ్లీలోని బీఆర్ఎస్ఎల్పీ ఆఫీసులో ఉన్న గులాబీ బాస్ కేసీఆర్‌ను..పటాన్‌చెర్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కలిశారు. తన తమ్ముడి పెళ్లికి రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అయితే ఇన్విటేషన్ కార్డు ఇచ్చేందుకే కలిసినా గూడెం తిరిగి బీఆర్ఎస్‌లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది.కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన గూడెం మహిపాల్‌రెడ్డికి పటాన్‌చెరులో పరిస్థితులు అంతగా అనుకూలించడం లేదట. లోకల్ కాంగ్రెస్ లీడర్లను గూడెం అసలు పట్టించుకోవడం లేదట. కాంగ్రెస్ పార్టీ విధానాలపై ఆయన అసంతృప్తిగా ఉన్నారన్న చర్చ జరుగుతోంది.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ ఫోటో పెట్టుకోలేదని లోకల్ కాంగ్రెస్ లీడర్లు ఆ మధ్య రచ్చ చేశారు. ఇంకా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోటోనే ఉందని హంగామా సృష్టించారు. గూడెం మాత్రం బరాబర్ కేసీఆర్ ఫోటో పెట్టుకుంటా అంటూ స్టేట్ మెంట్ ఇచ్చేశారు. అంతేకాదు వివాహాలు, విందు కార్యక్రమాలకు వెళ్లినప్పుడు పిచ్చాపాటిగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు హాట్ టాపిక్ అవుతున్నాయి.ఏదో కాంగ్రెస్‌లో చేరాను కానీ బీఆర్ఎస్‌లోనే ఉన్నానని అంటున్నారట గూడెం. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ తీసుకొనే కార్యక్రమాలకు ఆయన డుమ్మా కొడుతున్నారు. కాంగ్రెస్ ఓ పార్టీనా అంటూ గూడెం చేసిన కామెంట్స్ కూడా దుమారం లేపుతున్నాయి. ఇలా ఆయన మనసు బీఆర్ఎస్ వైపు లాగుతోందన్న చర్చ జరుగుతోంది. త్వరలోనే గూడెం మహిపాల్‌రెడ్డి తిరిగి కారు ఎక్కుతారని అంటున్నారు.ఆయనే కాదు మరొకరిద్దరు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తిగా ఉన్నారట. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అయితే..ఏకంగా తాను కాంగ్రెస్‌లో చేరలేదంటూ పోలీస్ కంప్లైంట్ ఇచ్చారు. ఆ మధ్య అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కనిపించారు. దీంతో కృష్ణమోహన్‌రెడ్డి తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరారన్న ప్రచారం జరిగింది. ఆయనకు లోకల్‌గా జడ్పీ ఛైర్మన్ సరిత తిరుపతయ్యతో పొసగడం లేదట.మొన్నటి ఎన్నికల్లో కృష్ణమోహన్‌రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు సరిత. బీఆర్ఎస్ నుంచి గెలిచిన కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరడంతో ఇద్దరి మధ్య ఉప్పు నిప్పుగా ఉందట వ్యవహారం. సేమ్ టైమ్ సుప్రీంకోర్టులో ఉన్న అనర్హత కేసు కూడా భయపెడుతోందట. కాంగ్రెస్ పెద్దల తీరుపై ఆయన అసంతృప్తిగా ఉన్నారట. చేరే వరకు ఎన్నో హామీలిచ్చి..ఇప్పుడు కనీసం అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారట. దాంతో కృష్ణమోహన్‌రెడ్డి తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుతారన్న ప్రచారం జరుగుతోంది.మరో ఎమ్మెల్యే దానం నాగేందర్..ఆ పది మందిలో అందరి కంటే ముందే కాంగ్రెస్‌లో చేరారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి కంటెస్ట్ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ఆయన రేవంత్ సర్కార్‌పై అసంతృప్తి రాగం వినిపిస్తున్నారు. హైడ్రా విషయంలో అయితే ఓపెన్‌గానే తన వైఖరేంటో చెప్తూ..కూల్చివేతలను అడ్డుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేస్తున్నారు.రాజకీయ వర్గాల్లో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేస్‌పై దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ కార్ రేస్‌తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని చెప్పారు దానం. అల్లు అర్జున్ అరెస్ట్‌ను కూడా ఖండించారు. కేసీఆర్‌ను కూడా పొగడ్తలతో ముంచెత్తారు దానం. కొన్ని రోజులుగా సైలెంట్‌గా ఉన్న దానం తిరిగి బీఆర్ఎస్‌కు టచ్‌లోకి వెళ్లారన్న ప్రచారం జరుగుతోంది.సుప్రీంకోర్టు తీర్పు వస్తే ఫస్ట్ వేటు పడేది దానం మీదేనని అందరూ భావిస్తున్నారు. పైగా కాంగ్రెస్‌లోనే ఉంటే బైపోల్స్ వస్తే తనకు టికెట్ కూడా దక్కదని.. బీఆర్ఎస్‌లోకి వెళ్లడమే బెటర్ అనుకుంటున్నారట దానం. ఒకవేళ ఆయన వస్తానంటే బీఆర్ఎస్ చేర్చుకుంటుందా లేదా అన్నదే పెద్ద క్వశ్చన్‌గా మారింది.కాంగ్రెస్ పార్టీలోకి ఎంట్రీ అదుర్స్ అనిపించినా..కంటిన్యూ అవడం కష్టంగా ఉందట. ఓవైపు కాంగ్రెస్ పెద్దలు తమకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదన్న అసంతృప్తి, మరోవైపు అనర్హత గుబులు.. ఇంకోవైపు నియోజకవర్గంలో లోకల్ కాంగ్రెస్ లీడర్లతో పొసగక..ఏం చేయాలో అర్థం కావడం లేదట జంపింగ్ ఎమ్మెల్యేలకు. ఈ నేపథ్యంలోనే ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలు తిరిగి కారు ఎక్కేందుకు రెడీ అవుతున్నారన్న టాక్ వినిపిస్తోందిమాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కూడా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడాక కాంగ్రెస్ గూటికి చేరారు. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో తన నియోజకవర్గానికి మంజూరు అయిన ఓ బ్రిడ్జికి కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్లు క్యాన్సిల్ చేయడంపై ఆయన అసంతృప్తిగా ఉన్నారట. ఆయన కూడా తిరిగి తెలంగాణ భవన్ వైపు చూస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఇందులో భాగంగానే గులాబీ బాస్ కాంగ్రెస్ పార్టీకి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం ఖాయమన్న ప్రచారం జరుగుతోంది. ఏం జరగబోతోందో చూడాలి మరి.

# ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే తత్వం

పిఠాపురం : పవన్ కళ్యాణ్ .. ఆ పేరులోనే ఓ పవర్ ఉంది. పేజీలకు పేజీల డైలాగ్స్ చెప్పకపోయినా, స్ప్రింగ్‌లా డ్యాన్సులు చేయకపోయినా.. ఆయన తెరపై కనిపిస్తే చాలు అభిమానులు ఊగిపోతారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే తత్వం, సాదాసీదా జీవితం, సాటి మనిషికి సాయం చేసే గుణం ... ఇవే పవన్ కళ్యాణ్‌ను మిగిలిన హీరోల కంటే ప్రత్యేకంగా నిలబెట్టాయి. సామాన్యులే కాదు ప్రముఖులు ఆయన అభిమానులే. చిరంజీవి తమ్ముడి స్థాయి నుంచి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం స్థాయికి చేరుకునే వరకు ఆయన ప్రస్థానాన్ని పరిశీలిస్తే. కొణిదెల వెంకట్రావు, అంజనా దేవి దంపతులకు 1968 సెప్టెంబర్ 2న మూడో కుమారుడిగా జన్మించారు పవన్ . వెంకట్రావు సాధారణ పోలీస్ కానిస్టేబుల్ .. వృత్తి రీత్యా ఆయన రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు బదిలీ అవుతూ ఉండేవారు. తండ్రి ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాల్లో నివసించడం వల్ల పవన్ కళ్యాణ్ అన్ని యాసలు , మాండలీకాలు, సంస్కృతులు, ప్రజల జీవన విధానం గమనిస్తుండేవారు. తండ్రి చాలీచాలని జీతం, పేదరికం కారణంగా ఎన్నో కష్టాలు పడ్డ పవన్ కళ్యాణ్ తను హీరోగా నిలదొక్కుకున్న తర్వాత పేదల అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేశారు.

అన్ని రంగాల మీద పట్టు

చిన్నతనంలో ఆస్తమా కారణంగా పవన్ ఎంతో బాధపడ్డారు. తరచూ అనారోగ్యం కారణంగా ఇంటికే పరిమితమయ్యేవారు, స్నేహితులూ తక్కువే. చదువులో చురుగ్గా లేకపోవడంతో ఎంతో ఒత్తిడి అనుభవించిన ఆయన ఒకానొక దశలో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నారట. అన్నయ్య చిరంజీవి మార్గదర్శకత్వంలో సత్యానంద్ వద్ద నటనలో శిక్షణ తీసుకుని అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ద్వారా హీరోగా పరిచయమయ్యారు. నాటి నుంచి నేటి వరకు తెలుగు వారిని తన నటనతో అలరిస్తూనే ఉన్నారు. ఉన్నత చదువులు చదవకపోయినా అన్ని రంగాల మీద పట్టు సాధించాలనుకున్న పవన్ .. పారా గ్లైడింగ్ , కర్ణాటక సంగీతం, వయోలిన్ నేర్చుకున్నారు. డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ చేసి కంప్యూటర్ ప్రోగ్రామింగ్ గురించి కూడా కొంత పట్టు సాధించారు.

కీలక పాత్ర..

సినిమాలు, షూటింగ్‌లే కాదు.. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలు, పరిస్థితులపై పవన్‌కు విస్తృతంగా అవగాహన ఉంది. అందుకే అన్నయ్య చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో యువరాజ్యం అధినేతగా కీలకపాత్ర పోషించారు. తన నమ్మిన సిద్ధాంతాలు, భావజలానికి అనుగుణంగా జనసేన పార్టీని స్థాపించి పోరాటం మొదలుపెట్టారు. జనసేనను రాజకీయాలకు ప్రయోగశాలగా మార్చి అణగారిన వర్గాల నుంచి ప్రతిభావంతులను, సమర్థులను నాయకులుగా తీర్చిదిద్దారు పవన్ . 2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి రావడంలో కీలకపాత్ర పోషించారు. పదేళ్ల పోరాటం తర్వాత పిఠాపురం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది సగర్వంగా అసెంబ్లీలో అడుగుపెట్టి, డిప్యూటీ సీఎంగానూ బాధ్యతలు చేపట్టారు.

ట్రెండ్ సెట్టర్ గా పవన్

మరి ఇన్నేళ్ల ప్రస్థానంలో నటుడిగా, రాజకీయ నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఎన్నికోట్ల ఆస్తులు సంపాదించారోనని అందరికీ ఓ డౌట్. ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ ఆధారంగా పవన్ కళ్యాణ్ ఆస్తులు రూ.165 కోట్లు. జన్వాడ, మంగళగిరి, హైదరాబాద్‌లలో రూ.118 కోట్ల స్థిరాస్థులు.. రూ.14 కోట్లు విలువైన కార్లు, బైకులు ఉన్నాయి. ఇంకా హార్లే డేవిడ్‌సన్ బైక్, బెంజ్ మేబ్యాచ్, రూ.5.4 కోట్ల విలువైన రేంజ్ రోవర్ స్పోర్ట్స్ కారు, రూ.2.3 కోట్ల విలువైన టయోటా క్రూయిజెర్ పవన్ వద్ద ఉన్నాయి. గడిచిన ఐదేళ్లలో ఆయన రూ.114.76 కోట్లను ఆర్జించగా.. ఆదాయపన్నుగా రూ.47.07 కోట్లు, జీఎస్టీ కింద రూ.26.84 కోట్లను చెల్లించారు. పవన్‌కు రూ. 64.26 కోట్లు అప్పులుండగా.. గడిచిన ఐదేళ్లలో రూ.20 కోట్లను విరాళాల రూపంలో అందజేశారు. రాజకీయాల్లోకి వచ్చి డబ్బును వెనకేసుకున్న లీడర్లకు పవన్ పూర్తి విరుద్ధం. తన సంపద పది మందికీ ఉపయోగపడితే అంతకంటే తృప్తి లేదంటారు . గబ్బర్ సింగ్‌లో చెప్పినట్లుగా తను ట్రెండ్ ఫాలో అవ్వడు.. ట్రెండ్ సెట్ చేస్తాడు.



## దేవాలయానికి ఉపాధ్యాయురాలి విరాళం

**వేద న్యూస్, చెన్నారావు పేట :**

చెన్నారావుపేట మండలం కోనాపురం జెడ్పీహెచ్ఎస్‌లో విధులు నిర్వహించే ఉపాధ్యాయురాలు చామర్తి శ్రీదేవి ఆ గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి కోసం రూ.30 వేల విరాళాన్ని అందించారు. సోమవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి శ్రీదేవి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ పూజారికి నగదు అందజేశారు. లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఆ దైవం యొక్క ఆశీస్సులు గ్రామస్తులపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జమాండ్ల అశోక్, ఆలయ కమిటీ సభ్యులు నాగమణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 'భద్రకాళి' ని దర్శించుకున్న హీరో శ్రీకాంత్

**వేద న్యూస్, వరంగల్ :**



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవస్థానంలోని అమ్మవారిని శనివారం ప్రముఖ తెలుగు చిత్ర హీరో శ్రీకాంత్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన శ్రీకాంత్‌కు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ప్రధానార్చకులు భద్రకాళి శేషు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు. వారి వెంట ఆలయ కార్యనిర్వహణాధికారి శేషుభారతి ఉన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు...!

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలోని జంకు తండ శివారులో పేకాట ఆడుతున్న వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఖాళీ ప్రదేశంలో కొంతమంది పేకాట ఆడుతున్నారనే సమాచారం పై రూరల్ పోలీసులు వెళ్లి చూడగా అక్కడ ఐదుగురు వ్యక్తులు డబ్బులు పెట్టుకుని అందర్ బహార్ పేకాట ఆడుతుండగా అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి నగదు 3500 రూపాయలు,నాలుగు సెల్ ఫోన్లు, 52 ప్లే కార్డ్స్ ను స్వాధీనం చేసుకుని, మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగినది అని మిర్యాలగూడ రూరల్ ఎస్సై తెలిపారు.



## దాతృత్వ గుణం కలవారే గొప్పవారు

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

ధనవంతులు గొప్పవారు కాదు దాతృత్వ గుణం కలవారే గొప్పవారు అనే సామెతను నిజం చేస్తూ శనివారం వివాహ వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటున్న ఓర్సు కోటేష్-మల్లిక దంపతులు మిర్యాలగూడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్పగూడెం నందు విద్యార్థులకు రుచికరమైన మాంసాహార భోజనం అందజేశారు. ఈ సందర్భంగా వారికి వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రధానోపాధ్యాయులు పెద్దిరెడ్డి శిరీష మరియు ఉపాధ్యాయుల బృందం మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తనకు ఉన్నంతలోనే ఎదుటి వారికి సహాయం చేయడంలోనే అసలైన మానవత్వం దాగి ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెద్దిరెడ్డి శిరీష, ఉపాధ్యాయ బృందం గుడిపాటి కోటయ్య,దామోదర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,మాధవి,శ్రీనివాస్ రెడ్డి,జల్ రామ్,చంద్రకళ,రవి,రేణుక మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## అలసత్వాన్ని సహించేది లేదు

**వేద న్యూస్, హన్మకొండ :**



పారిశుద్ధ్య నిర్వహణ లో అలసత్వాన్ని సహించేది లేదని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే స్పష్టం చేశారు. శానిటేషన్ తనిఖీల్లో భాగంగా కమిషనర్ శనివారం 57 వ డివిజన్ ఎన్ జీఓస్ కాలనీ లో క్షేత్ర స్థాయి లో పర్యటించి కొనసాగుతున్న పారిశుద్ధ్య ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ పారిశుద్ధ్య సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా నిర్వహిస్తున్న లాగ్ బుక్ లను పరిశీలించి చేసిన పని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ చేసిన పని నమోదుతో పాటు స్థానికుల సంతకాలు లాగ్ బుక్ లో తీసుకోవాలని జవాన్ లకు పిన్ పాయింట్ ప్రోగ్రాంపై అవగాహన కలిగి ఉండాలని అందులో పేర్కొన్న అంశాలను ఖచ్చితం గా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్

**వేద న్యూస్, హనుమకొండ :**



రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కోసం పోరాడుతామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఉద్ఘాటించారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విరాహత్ అలీ మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రిడిటేషన్‌ల విషయంలో కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. డెస్క్ జర్నలిస్టులతో సహా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ అందే విధంగా టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని అన్నారు. నేడు అక్రిడిటేషన్‌లు అంగట్లో సరుకుగా మారాయని, గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారముగా అక్రిడిటేషన్ నిబంధనలు పెట్టి చిన్న పత్రికలను ఏబీసీడీలుగా వర్గీకరించారని, భాషా ప్రాతిపదిక నిబంధనతో ఉర్దూ పత్రికలకు అన్యాయం చేస్తే కోర్టుకు వెళ్లి ఆ నిబంధనలను తొలగించామని అన్నారు. అలాగే జర్నలిస్టులకు ఆరోగ్య పథకం కావాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని టీయూడబ్ల్యూజే పోరాడుతున్నదని, ఇటీవలే ఆర్థిక శాఖ, ఆరోగ్య శాఖ మంత్రులను కలిసి విన్నవించడం జరిగిందని, ప్రభుత్వ ఉద్యోగులతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా జేహెచ్ఎస్ ప్రారంభించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. ఇప్పటికే ప్రెస్ అకాడమీ ద్వారా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు లక్ష రూపాయలతో పాటు జర్నలిస్టు భార్యకు ఐదేళ్ల పాటు నెలకు రూ. 3వేల పెన్షన్ అందించడం జరుగుతున్నదని, జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం టీయూడబ్ల్యూజే కృషి చేస్తూనే వాటి కుటుంబాలను ఆదుకునేందుకు టీయూడబ్ల్యూజే కృషి చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడే సంఘం టీయూడబ్ల్యూజే మాత్రమేనని, ఏ ప్రభుత్వానికి భజన చేయలేదు కనుకనే డెబ్బై ఏండ్లుగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్రంలో మొనగాడు సంఘంగా జర్నలిస్టుల గుండెల్లో నిలిచిందని అన్నారు. డెస్క్ జర్నలిస్టులతో సహా జర్నలిస్టుల అక్రిడిటేషన్ లపై ఇతరులు చేస్తున్న గ్లోబెల్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ మాట్లాడుతూ జిల్లాల్లో నిర్మాణ పరంగా టీయూడబ్ల్యూజేను పటిష్ఠం చేయాలని సూచించారు. హైదరాబాద్ తరువాత వరంగల్, హనుమకొండ జిల్లా కేంద్రాలు కీలకమైనవి అని, నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతూ సంఘం ప్రతిష్టను పెంచాలని సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏదైనా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్‌లు అర్హులైన వారందరికీ అందేలా పోరాడాలన్నారు. టీయూ డబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు,సీనియర్ నాయకులు దాసరి క్రిష్టా రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎం. రాంచందర్, హనుమకొండ, వరంగల్ జిల్లా కార్య దర్శులు తోట సుధాకర్, మట్టా దుర్గా ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పి. వేణు మాధవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం. రజనీకాంత్,గుంటి విద్యాసాగర్, ఆఫీసు బేరర్లు, సభ్యులు పాల్గొన్నారు.

# కాక్టెల్ పురుగుమందుల వాడకాన్ని నిషేధిద్దాం..

**వేద న్యూస్, కమలాపూర్ :**




హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం నేరెళ్ల గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ వారి ఆర్థిక సహకారంతో నవ క్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీఐ ప్రాజెక్టు సిబ్బందిలో ఒకరైన కంచం అనిల్ మాట్లాడుతూ రైతులు తమ పంటలకు సోకే వ్యాధులను నిర్మూలించడానికి అత్యంత విషపూరితమైన పురుగుమందులు (హెచ్ హెచ్ పి పాన్ (గ్రూప్ జి 3) వాడుతున్నారని వాటివల్ల పర్యావరణానికి అత్యధిక స్థాయిలో నష్టం వాటిల్లుతుందని, మనుషుల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని, దీర్ఘకాలంలో మనుషులకు క్యాన్సర్ లాంటి వ్యాధులు సోకే అవకాశం ఉందని, అంతేకాకుండా ఈ అత్యంత విషపూరితమైన మందుల ప్రభావం జన్యు లోపాలు, హార్మోన్స్ లోపాలకు కారణమవుతాయని, పిల్లలలో శారీరక, మానసిక వైకల్యం పొందే అవకాశం ఉందని, భావితరాలకు ఒక శాపంగా పరిణమిల్లే అవకాశం ఉందని కాబట్టి రైతులు వీటి వాడకాన్ని పూర్తిగా ఆపివేయాలని అన్నారు. అలాగే రెండు రకాల పురుగుమందులను కలిపి వాడడం వలన మానవాళికే కాకుండా పర్యావరణం పై తీవ్రమైన ప్రభావం చూపి పక్షులకు, జలచరాలకు, జంతువులకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని రైతులకు అవగాహన కల్పించారు. వీటి స్థానంలో కాంబినేషన్ మందుల వాడకం మేలైనదని, ఇది పర్యావరణహితమైనదని, దీనివలన పంటలకు సోకే పురుగు ఉధృతి తగ్గడమే కాకుండా రైతులకు పెట్టుబడి ఖర్చు కూడా గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. అనంతరం గ్రామ రైతులతో కలిసి రైతన్న మేలుకో- ఆరోగ్యాన్ని కాపాడుకో, వాడుదాం వాడుదాం - సేంద్రియ ఎరువులను వాడుదాం, కాక్టెల్ మందులు వద్దన్న - కాంబినేషన్ మందులే వాడాలి రైతన్న అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో బిసిఐ క్షేత్ర సిబ్బంది రాజేందర్, రాకేష్, సతీష్, నేరెళ్ల గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సామర్థ్య పెంపుదలకు ఏఐ వినియోగం

**వేద న్యూస్, హనుమకొండ :**




ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సామర్థ్యాల పెంపుకోసం ఏఐ వినియోగాన్ని తీసుకొస్తూ ప్రభుత్వం నూతన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని దీని ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మరింత నాణ్యమైన విద్య పొందుతారని హనుమకొండ మండల విద్యా అధికారి నెహ్రూ తెలిపారు. శనివారం హనుమకొండ మండలం కుమార్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏఐ కార్యక్రమాన్ని పెట్రోల్ పంప్ పాఠశాలల కాంప్లెక్స్ హెచ్ఎం దేవమని, మర్కజి పాఠశాల హెచ్ఎం రామారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 400 పాఠశాలల్లో ఈ కార్యక్రమం ప్రారంభించారని, హనుమకొండ జిల్లాలో 10 పాఠశాలలు అందులో ఉన్నాయని, హనుమకొండ మండలలో కుమార్ పల్లి పాఠశాలను ఎంపిక చేశామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చదవటం, రాయటం, గణితంలో వెనుకబడిన విద్యార్థులకు కంప్యూటర్ ఉపయోగించి ఏఐ ద్వారా ప్రతి రోజూ 20 నిమిషాలు అభ్యసన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు బాగా ఉపయోగించుకుని చదువులో మరింత రాణించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తమ పాఠశాల ఎంపిక చేసినందుకు విద్యా శాఖ అధికారులకు,ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్ పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు,ఉపాధ్యాయులు శ్రీధర్, మోసెస్, పద్మావతి, సీఆర్పీలు,ఎంఐఎస్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్కి అశోక్ జన్మదిన వేడుకలు

**వేద న్యూస్, నెక్కొండ :**



నెక్కొండ ఆర్అండ్ బి గెస్ట్ హౌస్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్ జన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారాపు శిరీష-రాము, st సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడ్య తిరుమల్, ఆవుల శ్రీనివాస్,మెట్టు నరసింహ రెడ్డి,గుంటుపల్లి ప్రభాకర్ రావు, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్దరబోయిన శ్రీకాంత్, రాంపల్లి శ్రావణ్, మహ్మద్ అన్వర్, మహ్మద్ షబ్బీర్,ఇడెంపాక ప్రకాశం,ఉప్పలయ్య,రామ్మూర్తి,దయాకర్, ఉసిల్లపాటి రాజు, బానోత్ గోపి,బొల్లబోయిన సురేష్, గంద్రకోటి అనిల్,ఈదునూరి యకయ్య,లావుడ్య రమేష్,రావుల రాజు,దుడిమెట్ల రాజు,బాదవత్ వెంకట్రం,బండి యాదగిరి,గుండెబోయిన దేవేందర్,మాముజి,పోనుగోటి సురేష్, పెండ్లి రవి,నకిరెడ్డి కుమారస్వామి,వద్దే సూర్య నారాయణ, వద్దే సంతోష్, ఎండీ. పాషా,కుసునోత్ నైజాం,ఈదునూరి ప్రభాకర్ కొత్తకొండ గణేష్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠా అరెస్ట్

**వేద న్యూస్, మెట్ పల్లి :**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి శాంతినగర్ కాలనీలోని ఓ ఇంటిలో కొంతమంది వ్యక్తులు గంజాయి త్రాగుతున్నారని కాలనీవాసులు చూసి మధ్యాహ్నం సమయంలో పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్ ఐ కిరణ్ సిబ్బందితో కలిసి గంజాయి సేవిస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన రూపేష్ కుమార్,సునీల్ కుమార్, సంతోష్ కుమార్,చోటు కుమార్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం సీఐ తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని నెలల క్రితం మెట్ పల్లి పట్టణానికి బీహార్ నుండి నలుగురు వ్యక్తులు వచ్చి హమాలి పని చేసుకుంటూ శాంతినగర్ లో నివాసముంటూ ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో బీహార్ రాష్ట్రం నుండి గంజాయిని తీసుకొని వచ్చి వాళ్లు సేవించడమే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలైన మెట్ పల్లి, మల్లాపూర్ పరిసర ప్రాంతాలలో చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి 500 రూపాయలకు ఒక ప్యాకెట్ చొప్పున అమ్ముతున్నారని అన్నారు. నిందితుల యజమాని యొక్క అశోక్ లేలాండ్ వాహనంలో తిరుగుతూ నిందితులు అమ్ముతున్నారని అన్నారు. మధ్యాహ్న సమయంలో కాలనీవాసులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటి నా అక్కడికి వెళ్లి నిందుతులను పట్టుకొని 450 గ్రాముల




గంజాయి, నాలుగు సెల్ ఫోన్లు, అశోక్ లేలాండ్ వాహనాన్ని సీజ్ చేసి రిమాండ్ కు తరలించామని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. సమాచారం ఇచ్చిన కాలనీవాసులకు పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073